ప్రజాశక్తి

మంగళవారం 29 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఫీజు చెల్లించలేదని
హాల్‌టిక్కెట్ల నిరాకరణ

- పరీక్షకు దూరమైన 100 మందికి పైగా విద్యార్థులు
- 'ఇందిరా' ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ఆందోళన
- భవిష్యత్ కోల్పోయామని విలపించిన విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపంలోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసేలా వ్యవహరించింది. పరీక్షకు హాజరయ్యేందుకు అవసరమైన హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా నిరాకరించడంతో ఆ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 100 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యారు. పరీక్షకు దూరమైన వారంతా బోరున విలపించారు. ఆ కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. యాజమాన్యం మాత్రం కనికరించలేదు. దీంతో తమ భవిష్యత్ నాశనమైందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది.

బిటెక్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. జంబ్లింగ్ పద్ధతి ప్రకారం ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రంగా సమీపంలోని దేవరాజుగట్టు వద్దల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అధికారులు ఏర్పాటు ▶ 2లో

మాఫియాల రాజ్యం.!

- అన్ని నియోజకవర్గాల్లోనూ నేతల వద్ద నిత్యం ఇసుక, మద్యం, రేషన్ పంచాయితీలు
- వీరయ్య హత్యతో పాలకపక్ష నేతల మధ్య జోరుగా ఇదే చర్చ
- ఆదాయం కోసం ఎంచుకున్న మార్గాలే కక్షలకు కారణాలు..?

వీరయ్యచౌదరి హత్య జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్, హోం మంత్రి అనిత (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ ఎంపిపి వీరయ్య చౌదరి హత్య కారణాలను పరిశీలిస్తే తెర వెనుక వ్యాపార ఆధిపత్య ఆర్థిక మాఫియాలే ప్రధానంగా ఉన్నాయి. మద్యం, రేషన్ దందాల్లో పోటీలు, గొడవలు, ఆధిపత్య పోరులే మాజీ ఎంపిపి వీరయ్యను అంతమొందించాయన్నది సుస్పష్టం. పోలీసుల దర్యాప్తులో ప్రాథమికంగా ఇదే తేలింది. వాస్తవం కూడా ఇదేనంటున్నారు. ఇక వీరయ్యను ఎవరు హత్య చేశారు? సూత్రధారులు ఎవరు? పాత్రధారులు ఎవరన్నది రేపోమాపో పోలీసులు తేల్చనున్నారు. అసలు ఈ హత్యకు ప్రేరేపించిన అంశాలే ఇపుడు ప్రమాదంగా మారాయి. ప్రభుత్వం మారాక ఆదాయం కోసం ద్వితీయశ్రేణి నేతలు ఎంచుకున్న మార్గాలే వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నాయి. అందుకు వీరయ్య హత్యే ఉదాహరణగా చెప్పొచ్చు. ఇప్పుడు ఈ హత్యపై అందరిలోనూ కలవరం మొదలైంది. ఎమ్మెల్యేల్లోనూ ఇదే చర్చగా మారింది. ఎందుకంటే అన్ని నియోజకవర్గాల్లోనూ రేషన్, ఇసుక, మద్యం, గ్రావెల్, గ్రానైట్ మాఫియాలు కొనసాగుతున్నాయి. నిత్యం వీటిపై వస్తున్న పేచీలు, గొడవలు ఎమ్మెల్యేలకు తలనొప్పులుగా మారాయి. ఇప్పటికే పంపకాలు చేశారు. అయితే నడకలోనే పేచీలు వస్తున్నాయి. ఇవి ద్వితీయశ్రేణి నేతల మధ్య ఆధిపత్య పోరుకు కారణాలుగా మారాయి. పాలకపక్ష నేతల మధ్యనే ప్రచ్ఛన్నయుద్ధం నడుస్తోంది. పంపకాల్లోనూ న్యాయం జరగలేదని చాలామంది అసంతృప్తి వాదులుగా మారారు. రేషన్ బియ్యం నియోజవర్గం మొత్తం సేకరించి వ్యాపారులకు ఇస్తున్నారు. ఇందుకు గానూ ఎమ్మెల్యేలకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ముట్టజెబుతున్నారు. మండలాల నుంచి బియ్యం సేకరించుకునే నేతలు ఎమ్మెల్యేలకు ఈ మొత్తం అప్పగిస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఈ తంతు యథేచ్ఛగా సాగుతోంది. వీరిని కాదని ఎవరైనా బియ్యం వేరే మార్గాల్లో నిల్వ చేసినా, విక్రయాలు జరిపినా అధికారులు దాడులు చేసి పట్టుకుంటున్నారు. ఈ తరహా వివాదాలు అనేక చోట్ల నడుస్తున్నాయి. మద్యం విషయానికి వస్తే అందరూ పాలకపక్ష నేతలే టెండర్లు వేశారు. వైసిపి నుంచి వేసిన వారిని తప్పించారు. అందరినీ ప్రాంతాల వారీగా సిండికేట్లు తయారు చేశారు. ఈ ప్రక్రియలోనూ ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

గత ప్రభుత్వంలాగా మాయమాటలు చెప్పం..

మంత్రి స్వామి

8లో ▲

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

ఉప సభాపతి రఘురామకృష్ణ
బహిరంగ క్షమాపణ చెప్పాలి

- అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శిపై వ్యాఖ్యలను ఖండిస్తూ..నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజా ఉద్యమాల్లో త్యాగాలు చేస్తూ ప్రజలపక్షాన పోరాటం చేస్తున్న జాతీయ పార్టీ నేతల పట్ల అధికారబలంతో అహంకార పూరితంగా, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉండి శాసన సభ్యులు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుపై ఉండి శాసన సభ్యులు రఘురామకృష్ణరాజు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం ఆర్‌టిసి బస్టాండ్ సాగర్ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడారు. ఉపసభాపతి, ఉండి నియోజకవర్గ శాసన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకోడేరులో గత 30, 40 ఏళ్లుగా నివసిస్తున్న 110 పేదల ఇళ్లను కూల్చివేసిన ఘటనపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు స్థలాన్ని సందర్శించి, ఘటనపై పేదల పక్షాన నిలిచారన్నారు. దీనిపై రఘురామకృష్ణ తీవ్రమైన పదజాలంతో దూషించారని పేర్కొన్నారు. పేదలపై ప్రతాపం చూపొద్దన్న సిపిఎం నేత వ్యాఖ్యలకు 'రాజ్యాంగ పదవిలో వున్న వ్యక్తి అప్రజాస్వామికంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. రఘురామకృష్ణ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలకోడేరులో ఇళ్లు కోల్పోయిన పేదలకు ప్రత్యామ్నాయం చూపాలని, పేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం వారికి అండగా నిలుస్తోందని చెప్పారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ రఘురామకృష్ణ చేసిన వ్యాఖ్యల పట్ల ముఖ్యమంత్రి ▶ 2లో

'నల్లబర్లీ' కొనుగోలు సమస్యకు
సమరశీల పోరాటంతోనే పరిష్కారం

- పొగాకు కొనకుంటే సిఎం కార్యాలయం ముట్టడి
- సదస్సులో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-ఇంకొల్లు, పర్చూరు

రైతులందరూ సంఘటితమై సమరశీల పోరాటం చేస్తేనే నల్లబర్లీ పొగాకు కొనుగోలు సమస్య పరిష్కారం అవుతుందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. సోమవారం నాడు పర్చూరులోని అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో, ఇంకొల్లులోని గర్ల్స్ హైస్కూల్లో నల్లబర్లీ పొగాకు రైతుల సదస్సులు నిర్వహించారు. ఇంకొల్లులో జరిగిన సదస్సును రైతుసంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు ప్రారంభించగా.. జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సదస్సులో వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ గత రెండు నెలలుగా పొగాకు కొనుగోలు చేయాలని, రైతులు పలు మార్లు కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చినా, రాస్తారోకోలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. గత నెలలో కలెక్టర్ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులను పిలిచి.. పొగాకు కంపెనీ వారితో సమావేశం నిర్వహించాలని, వెంటనే కొనుగోలు చేయాలని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు కాలేదన్నారు. గత ఏడాది రూ.15 వేలకు క్వింటా నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయగా.. ప్రస్తుతం రూ.3 వేలు, రూ.4 వేలకు దళారుల ద్వారా గ్రామాలలో కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కారుచౌకగా పొగాకు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు సిండికేట్ అవుతున్నారని విమర్శించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో ఒక వైపు రైతులు ▶ 2లో

ఫీజు చెల్లించలేదని.. హాల్‌టిక్కెట్ల నిరాకరణ

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ కళాశాలలో చదువుకునే వారంతా ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై ఆధారపడిన వారే. అత్యధిక మంది పేద కుటుంబాలకు చెందిన వారే. అడ్మిషన్‌ల సమయంలో కూడా విద్యార్థుల వద్ద పైసా చెల్లించాల్సిన పనిలేదని, ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో సరిపెడతామని, యూనివర్సిటీ ఫీజు, ఎగ్జామ్ పీజులు మాత్రం చెల్లిస్తే సరిపోతోందని అప్పట్లో కళాశాల యాజయాన్యం చెప్పినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంటు ఇవ్వకపోవడంతో తమపై ఒత్తిడి చేస్తే తామెక్కడ నుంచి రూ.లక్షల్లో పైకం ఎలా చెల్లించగలమని వాపోయారు. ప్రభుత్వ సహకారంతో మాత్రమే చదువుకోగలమని, కళాశాల యాజమాన్యానికి డబ్బు చెల్లించి చదువుకునే స్థోమత మాది కాదని కొందరు చెప్పారు. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇచ్చినప్పుడు జమ చేసుకోవాలే గానీ... ఈ విధంగా హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా... పరీక్షలకు హాజరా కాకుండా చేయడం ఎంత వరకు న్యాయమన్నారు. ఈ రోజు పరీక్ష రేపటి రోజున నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. తమకు అన్యాయం చేసిన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, కళాశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

మాఫియాల రాజ్యం.!

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేలకు ఎంతోకొంత ముడుతోంది. బెల్టుదుకాణాలు పెట్టుకున్నారు. వీటి మధ్య కూడా అక్కడక్కడా పేచీలున్నాయి. రోజువారీ అమ్మకాల్లోనూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇసుక కూడా ఇదే పరిస్థితి. గతంలో ఇసుక వ్యాపారం చేసిన వాళ్లను ఇప్పుడు తప్పించారు. కొత్త మాఫియా తెరపైకి వచ్చింది. ఇవన్నీ నియోజకవర్గాల్లో నిత్యం పేచీలకు కారణాలుగానే ఉన్నాయి. ఎమ్మెల్యేలు సర్దుబాటు చేస్తూ నెట్టుకొస్తున్నారు. అయితే నాగులుప్పలపాడు మండలంలో తారాస్థాయి చేరడంతోనే హత్య వరకూ వెళ్లాయంటున్నారు. హత్యకు గురైన వీరయ్య మనస్తత్వం కూడా ఆయన ప్రాణాలు పోవడానికి కారణంగా చెబుతున్నారు. నియోజకవర్గంలో మద్యం వ్యాపారంలో కీలకపాత్ర అతనిదే. రేషన్ మరొకరికి ఇచ్చారు. ఇతని హత్యలో అనుమానితులుగా ఉన్న వారిని వ్యాపారపరంగానూ, కేసుల పరంగానూ బాగా ఇబ్బంది పెట్టారని సమాచారం. పైగా అన్నీ తానై అన్నట్లుగా వ్యవహరించారు. తానే రాజు.. తానే మంత్రి.. అనే ధోరణి మిగతా నేతల్లో మింగుడుపడని అంశంగా మారింది. వారందరి వ్యాపారాలను, ఎదుగుదలను కూడా దెబ్బకొట్టా రని, అందుకే కసి పెంచుకుని అంతమొందించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ హత్యతో పాలకపక్ష నేతలు కళ్లుతెరవాలి. లేకుంటే నియోజకవర్గాల్లో ఇలాంటివి భవిష్యత్‌లో పొడచూపే ప్రమాదం లేకపోలేదు. ఎందుకంటే నేతల మధ్య ఆదాయ మార్గాలుగా ఉన్న ఈ మాఫియాలు ఎప్పటికైనా ప్రమాదమే. ఆర్థిక అంతరాలను కలిగిస్తాయి. నేతల మధ్య అసంతృప్తులు, విభేదాలకు ఇవే ప్రధానపాత్ర పోషిస్తాయి. వీటిపై ఎమ్మెల్యేలు దృష్టి సారించాలి. పార్టీలు తయారు చేసుకున్న మాఫియాలే ఇపుడు వారి మధ్య అంతరాలు, హత్యలకు దారితీసే స్థాయికి చేరాయి. పోలీసులు ఈ వ్యవహారాలపై గట్టిగా నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

సమస్య ఉంటే జార్జి కాలేజీని సంప్రదించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

పాలిసెట్ 2025 ఎంట్రన్స్ పరీక్ష ఈ నెల 30వ తేదీన జరగనుంది. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు ఎవరైనా ఫీజు చెల్లించి, హాల్ టికెట్ పొందలేకపోయినా, రిజిస్ట్రేషన్ మాత్రమే చేసి ఫీజు పే చేయలేకపోయిన వారి కోసం మార్కాపురంలోని కో ఆర్డినేటింగ్ సెంటర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో సంప్రదించాలని అధికారులు తెలిపారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఉదయం 10 గంటల లోపు సమస్యలు పరిష్కరించేందుకు జార్జి ఇంజనీరింగ్ కళాశాల వేదిక సిద్ధంగా ఉంది. వివరాలకు అసిస్టెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ డానియల్ సెల్ 9963333124, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజబాబు 9440181910 లను సంప్రదించాలని మార్కాపూర్ పాలీసెట్ కో-ఆర్డినేటర్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల (అద్దంకి) హెచ్‌ఓడి ప్రభాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

వేతన బకాయిల కోసం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న శానిటరీ వర్కర్స్‌కు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక వైద్యశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫి మాట్లాడుతూ తక్కువ వేతనంతో పనిచేసే కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే వారి కుటుంబాల్లో ఆర్థిక అవసరాలు ఎలా ఉంటాయెూ ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. శానిటరీ కార్మికులకు నెలనెలా జీతాలు చెల్లించకపోవడాన్ని ఆయన ఖండించారు. పిఎఫ్ పేరుతో జీతంలో నుండి కొంత నగదు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ విధంగా తీసుకున్న నగదు కార్మికుల ఫిఎఫ్ ఖాతాలకు జమ కావడం లేదన్నారు. కార్మికుల ఫిఎఫ్‌కు సంబంధించి కాంట్రాక్టర్ వాటా నగదును కూడా జమ చేయడం లేదన్నారు. పిఎఫ్‌కు సంబంధించిన ఎటువంటి సమాచారాన్ని కాంట్రాక్టర్ అందించకుండా కార్మికులను ఇబ్బందుల గురిచేస్తున్నారని ఆరోపించారు. జీతాలు ఇవ్వడంలో జాప్యం కావడంతో అధిక వడ్డీకి అప్పు చేసి కుటుంబాలను పోషించకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యశాల

ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్‌కు వినతి

సూపరింటెండెంట్‌కు పలుమార్లు కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, జీతాలు చెల్లించాలని కోరారు. పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రీవెన్స్‌లో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు కె సుబ్బరాయుడు, కె శివారెడ్డి, సుబ్రహ్మణ్యం, కె రూబెన్, రాజు, స్వప్న, బాలయిష్ణో, కొండమ్మ, మల్లికార్జున, మీరాంబి, నాగమణి, నూర్జహాన్, అరుణ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అలీ జహీర్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సయ్యద్ ఆలీ జహీర్

మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొత్తం 138 మంది న్యాయవాదులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో 3 ఓట్లు మురిగిపోయాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులైన కె శ్రీనివాస చౌదరి, సయ్యద్ అలీ జహీర్‌లు ఇద్దరు పోటీ పడగా జహీర్ కు 83 ఓట్లు రాగా, శ్రీనివాస చౌదరికి 52 ఓట్లు లభించాయి. 31 ఓట్ల ఆధిక్యంతో అలీ జహీర్ విజయం సాధించారు. కార్యదర్శి పదవికి వై అనిల్ కుమార్, నాగేంద్రరాజు పోటీపడగా కేవలం 4 ఓట్ల తేడాతో నాగేంద్ర గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరీగా జవ్వాజి మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా డిజె స్టాలిన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా బత్తుల వేణుగోపాల్, పైడిమర్రి రామచంద్ర వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీని పలువురు న్యాయవాదులు అభినందించారు.



నగదు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

ఎరిక్షన్‌బాబు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోపి టైలర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్‌బాబు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగింది. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు వేముల కొండ శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రు నాయక్, మెడబలిమి అచ్యుతరావు, టైలర్స్ సంఘం షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

సమరశీల పోరాటంతోనే పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

నష్టపోతుంటే, మరోవైపు కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయంలో నష్టాలు చవిచూసి.. రోజురోజుకీ అప్పుల పాలై రైతులు, కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. రైతులు నష్టాలు పాలైన సంగతి ఐటిసి కంపెనీ చైర్మన్‌కు, యజమానులకు, ప్రభుత్వాలకు తెలుసన్నారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. పర్చూరు నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలు రైతులను పెద్ద మోసం చేస్తున్నాయని విమర్శించారు. జాతీయ రహదారిపై రాస్తారోకోతో పాటు తాడేపల్లి రాజధానికి పాదయాత్ర లాంటి సుదీర్ఘ పోరాటాల ద్వారానే పొగాకు కొనుగోలు సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గం, అద్దంకి నియోజకవర్గంతో పాటు పత్తిపాడు నియోజకవర్గంలో కూడా పొగాకు సాగు చేసిన రైతులు ఎక్కువగా ఉన్నారన్నారు. కర్ణాటకలో రైతులు ఉద్యమాలు చేయడం ద్వారా అక్కడ పొగాకు అంతా కొనుగోలు చేస్తున్నారని, అక్కడ కంపెనీలు ఇచ్చిన ధర ఇక్కడ ఎందుకు ఇవ్వవని నిలదీశారు. నల్లబర్లీ పొగాకు పంట కూడా పొగాకేనని దీన్ని కూడా పొగాకు బోర్డులో పరిధిలోకి తేవాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పొగాకు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకుండా.. పరిస్థితి ఇలానే ఉంటే జాతీయ రహదారిపై రాస్తారోకోతో పాటు సీఎం కార్యాలయం ముట్టడి చేసేందుకు సదస్సులో రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో రైతుసంఘం, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్.గంగయ్య, హనిమిరెడ్డి, రాయిని వినోద్, ఇంకొల్లు మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఉపసభాపతి రఘురామకృష్ణ.. బహిరంగ క్షమాపణ చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయన చేత క్షమాపణ చెప్పిస్తారా, లేక వారే బాధ్యత వహిస్తారా? ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సిపిఎం చేపట్టిన నిరసనకు ఆయన మద్దతు ప్రకటించారు. సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో త్యాగం చేస్తున్న జాతీయ నేతల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం క్షమార్హం కాదన్నారు. రఘురామకష్ణ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కంకణాల రమాదేవి, బి రఘురాం, పి కల్పన, పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య, నగర కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు టి మహేష్, జి.ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు సిహెచ్ వినోద్, తోట తిరుపతిరావు, భక్తసింగ్‌రాజు, బి వి రావు, కే విశ్వసేన్, బి వెంకటరావు, సిపిఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్‌శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎన్జీవో నాయకులు

తహశీల్దారుకు ఎన్‌జిఒల వినతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఏపీ ఎన్జీవో అసోసియేషన్‌కు కేటాయించిన స్థలం, అందులోని భవనాలకు సంబంధించి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్‌లైన్ చేయాలని, వన్‌బి అడంగల్ జారీ చేయాలని కోరుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చేగిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మార్కాపురం తహశీల్దార్ కే చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌తో ఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ తమ భవనానికి రెవెన్యూ రికార్డుపరంగా అవసరమైన దస్త్రాలలో ఏపీ ఎన్జీవోస్ మార్కాపూర్ తాలూకా యూనిట్ పేరుతో మంజూరు చేయాలని కోరారు. దీనిపైన స్పందించిన తహశీల్దార్ కే చిరంజీవి రెవెన్యూ అధికారుల చేత రికార్డులను పరిశీలించి తప్పక సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అంగిరేకుల శ్రీనివాసులు యాదవ్, ఆకుల శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలపై అవగాహన

ప్రజాశక్తి-అర్ధవీడు

మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ రైతు సేవ కేంద్రాల సిబ్బందికి, రైతులకు భూసార పరీక్షలు -మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అర్ధవీడు మండలానికి 668 మట్టి నమూనాల సేకరణకు లక్ష్యాన్ని నిర్దేశించామని, మే 15లోపు లక్ష్యాలను పూర్తి చేస్తామని తెలిపారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి
వారి కోర్టులో
O.S.No. 123/2016
ఆదెన వెంకట శేషమ్మ ...వాది
Vs
రాగినబోయిన సుబ్బులు (died) & ఇతరులు
...ప్రతివాదులు
ప్రకటన
To:
D3 to D-5
1. రాగినబోయిన తిరుమల
D/o లేటు శ్రీనివాసరావు (D-3)
2. రాగినబోయిన సుమలత
D/o లేటు శ్రీనివాసరావు (D-4)
రాగినబోయిన శేషమ్మ
W/o. లేటు శ్రీనివాసరావు (D-5)
అందరి నివాసం నాతాని వెంకటస్వామి టవర్స్, మేదరమెట్ల రోడ్డు, అద్దంకి టౌన్, మరియు, మండలం, బాపట్ల జిల్లా.
పై దావా లోమీకు ఎన్నిసార్లు నోటీసులు/ దావా సమన్లు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు దావా లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది. 05-05-2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం ॥ 10-30 ని॥లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గానీ వకీలు ద్వారా గానీ, హాజరయి పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పైదావా ను మీ పరోక్ష మందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్.,
వాది తరుపు న్యాయవాది

ప్రజాశక్తి
మంగళవారం 29 ఏప్రిల్ 2025

ఒంగోలు రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు

డాగ్ స్క్వాడ్‌తో జల్లెడ పట్టిన పోలీసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ వ్యాప్తంగా ఉగ్రవాద ముప్పు నేపథ్యంలో ఆర్‌పిఎఫ్ సిబ్బందితో కలసి పోలీసులు ఒంగోలు రైల్వే స్టేషన్‌లోని ఫ్లాట్ ఫామ్, పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైల్వే ఐజి ఉత్తర్వుల మేరకు గుంతకల్లు రైల్వే జిల్లా ఎఎస్‌పి రాహుల్ మీనా ఆదేశాల మేరకు నెల్లూరు డిఎస్‌ఆర్‌పి మురళీధర్ పర్యవేక్షణలో ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ షేక్ మౌలా షరీఫ్ ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ కొండయ్య, జిఆర్‌పి ఒంగోలు ఎస్‌హెచ్‌ఒ మధుసూదన్ రావు, జనరల్ రైల్వే పోలీస్ సిబ్బంది, రైల్వే పోలీస్ సిబ్బందితో కలసి తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ ఆదేశాలతో జిల్లా పోలీస్ యంత్రాంగం బాంబు స్క్వాడ్ పరికరాలు, డాగ్ స్క్వాడ్‌తో రైల్వే స్టేషన్ పరిసరాలను జల్లెడ పట్టారు. అనుమానితుల వస్తువులు, ప్రయాణీలకులను తనిఖీ చేయటంతో పాటు ఎంఎస్‌సిడి పరికరం ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

ముఖ్యంగా పార్శిల్ కార్యాలయం, చుట్టు పక్కల ప్రాంతాలు, రైల్వే స్టేషన్ ఎంట్రీ, ఎగ్జిట్‌లను తనిఖీ చేశారు. రైల్వే ప్రయాణికులకు వేసవి కాలంలో జరిగే నేరాలపై ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. జిఆర్‌పి ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్ ప్రత్యేకంగా ప్లాట్‌ఫారంపై ఆగిన రైళ్లల్లో డాగ్ స్క్వాడ్‌తో అనుమానిత వ్యక్తులు, వస్తువులు, గంజాయి వంటి మత్తు పదార్థాల కోసం బోగీలలో తనిఖీ చేయించారు. మహిళా ప్రయాణికులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో అప్రమత్తం గా ఉండాలని, అనుమానిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు స్వీకరించరాదని ఆయన సూచించారు. బంగారు ఆభరణాలు ధరించి మహిళలు ప్రయాణాలు చేయరాదని, కిటికీ ప్రక్కన కూర్చునే మహిళా ప్రయాణికులు ఆభరణాలు పైకి కనపడకుండా ఏదైనా వస్త్రంతో కప్పుకోవాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే రైల్వే టోల్ ఫ్రీ నెంబర్ 139కు తెలియజేయాలని సూచించారు. రైల్వే టిటిఇలతో జిఆర్‌పి ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ అనుమానితుల వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలని, ఎవరికైనా బెర్త్‌లు కేటాయించేటప్పుడు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డులు సేకరించాలన్నారు. పార్శిల్ సిబ్బంది, వెండర్‌లతో మాట్లాడుతూ తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించి విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జిఆర్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రవేశ' పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ అర్హత మరియు ప్రవేశ పరీక్ష (నీట్ యు. జి 2025) ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీట్ యూజీ 2025 జిల్లా స్థాయి కో– ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ యుజి ప్రవేశ పరీక్షను మే 4న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో చీరాల యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్షకు మొత్తం 416 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుండి విద్యార్థులను పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలలో, పరీక్ష రాసే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు, కుర్చీకి కుర్చి కి మధ్య దూరం ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్ష హాల్లోనికి వెలుతురు బాగా వచ్చే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

త్రాగడానికి నీళ్ల ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరిగే హాలుకు నెంబర్లను వేయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నోటీసు బోర్డులను, హాల్ నెంబర్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరిగే ప్రాంతంలో 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆయన ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను హాల్ సూపరింటెండెంట్లు పోలీసు వారి సహకారంతో తీసుకురావాలని ఆయన అన్నారు. పరీక్ష పేపర్లను తీసుకురావడానికి, పరీక్ష కేంద్రం వద్ద సెక్యూరిటీ కొరకు ఎంత మంది పోలీసు సిబ్బంది కావాలో తెలుపుతూ పోలీస్ శాఖ వారికి లేఖ రాయాలని నీట్ యూజీ నోడల్ అధికారికి ఆయన సూచించారు. పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలో ఎటువంటి మాస్ కాపీయింగ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని నోడల్ అధికారిని ఆయన ఆదేశించారు. పరీక్ష నిర్వహించే రూములను ముందుగా తనిఖీ చేసి వాటిని జిల్లా రెవెన్యూ అధికారి, పోలీస్ అధికారులు, నీట్ యూజీ నోడల్ అధికారి సమక్షంలో ఒకరోజు ముందు సీల్ వేయాలని, తదుపరి పరీక్ష జరిగే రోజున ఉదయం సీల్ వేసిన అధికారుల సమక్షంలోనే పరీక్ష గదులకు సీల్ తీయాలని ఆయన అధికారులకు సూచించారు. పిడబ్ల్యుడి విద్యార్థుల కొరకు పరీక్షా కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని ఆయన నోడల్ అధికారికి సూచించారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అడిషనల్ ఎస్‌పి టిపి విఠలేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ నీట్ యూజీ నోడల్ అధికారి మదుల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ స్నేహలత, యార్లగడ్డ అన్నపూర్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మురళి తదితరులు పాల్గొన్నారు.

డ్రాపవుట్స్‌ను గుర్తించి బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని చదువును మధ్యలో ఆపేసిన విద్యార్థులను గుర్తించి, వారికి అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బాలల రక్షణ అధికారి ఐ.శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ భవన సముదాయంలో కిశోర వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపుపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంప్ మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిశోర బాలికలకు ఎదురయ్యే పరిస్థితులపై అవగాహన కల్పించాలన్నారు. కిశోర బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాల ఎదిగేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కిశోర బాలలు పోషకాహారం సరిగ్గా తీసుకోవడం రక్తహీనత లేకుండా చూడడం పరిశుభ్రతపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బాల బాలికలపై డిజిటల్ మాధ్యమాలు ప్రభావితం చేస్తున్నాయని ప్రమాదకర పరిస్థితుల నుంచి దూరం చేసి వారిని సన్మార్గంలో తీసుకువచ్చేందుకు తల్లిదండ్రులను చైతన్యపరచాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విక్టోరియారాణి, మెడికల్ అధికారి నరసింహారావు, ఎంఈఓ–2 రామారావు, ఎంఎస్‌కేలు ఆశా వర్కర్లు, వివోఏలు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిశోర వికాసం కిట్లతో అధికారులు

ఆహ్లాదానికి ఎగ్జిబిషన్‌లు దోహదం

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వేసవి సెలవుల దృష్ట్యా ఒంగోలు నగరంలో మొదటిసారిగా రోబోటిక్ జంతువులు ప్రదర్శన మరియు ఫిష్ వరల్డ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, ఒంగోలు నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు అనిత ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రత్యేకతతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తుంటారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కొనియాడారు. కొత్త మార్కెట్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన అనిత ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులు వల్లంశెట్టి శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో జెయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, కొలంబో, మినీ జీప్, బేబీ కార్, మోటార్ సైకిల్ రైడ్, త్రీ ఇన్ వన్ రైటింగ్, వాటర్ బోటింగ్, డెవిల్ హౌస్, స్నో వరల్డ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బండారు మదన్, కార్పొరేటర్లు బేతంశెట్టి శైలజ, అంబూరి శీను, తిప్పరమల్లి రవితేజ, 24వ డివిజన్ ఇంచార్జ్ గుంటూరి రాంబాబు, ఆర్గనైజర్ భాస్కర్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జనార్ధన్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చీరాల

మృతి చెందిన స్వర్ణ గోపి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చీరాల-కారంచేడు రహదారిలోని ప్రైడ్ స్కూల్ సమీపంలో సోమవారం వేకువ జామున జరిగింది. ఒకటవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారంచేడు గ్రామానికి చెందిన స్వర్ణ గోపి (25) కారంచేడు నుంచి చీరాల వైపుకు తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో గోపి అక్కడకక్కడే మృతి చెందాడు. సమాచారం మేరకు వెంటనే వన్‌టౌన్ సిఐ సుబ్బారావు ఘటనా స్థలంకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు మృతదేహాన్ని పోలీసులు తరలించారు. ప్రమాదం వేకువ జామున జరగడంతో అదుపు తప్పి పడిపోయాడా లేక మరేదైనా వాహనం ఢీకొట్టి డ్రైవర్ పరారు అయ్యారా? అన్న విషయాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సును ఢీకొన్న టిప్పర్

ముగ్గురు ప్రయాణికులకు గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

ప్రైవేటు ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఉదయం మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామం సమీపంలో జరిగింది. అందిన వివరాల మేరకు.. హైదరాబాద్ నుంచి కందుకూరు వస్తున్న టిప్పర్ అతివేగంగా వస్తూ చిన్నకొత్తపల్లి సమీపంలో బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న చీమకుర్తికి చెందిన జి.అనూష, కొండపికి చెందిన జి.శైలజ, మద్దిపాడుకు చెందిన ఎ.శ్యామ్యేల్‌లకు గాయాలయ్యాయి. ఈ ఘటనలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. వెంటనే స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది వాహనంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి ఒంగోలు కిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలను సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణం సంజయ్ గాంధీ కాలనీలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి కుప్పిలి నాగ సాయి గణేశ్ అనే వ్యక్తి గృహంలో అక్రమంగా నిల్వ ఉంచిన 48 ఫుల్ బాటిల్స్ డిఫెన్స్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు బాపట్ల ఎక్సైజ్ సిఐ పి.గీతిక సోమవారం విలేకరులకు తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన కుప్పిలి నాగ సాయి గణేశ్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. సీఐ గీతిక మాట్లాడుతూ డిఫెన్స్ మద్యం, నాన్–డ్యూటీ పైడ్ లిక్కర్‌ను అమ్మినా, నిల్వ ఉంచినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ మద్యానికి సంబంధించి సమాచారం తెలిస్తే సెల్ 90522229630 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

ప్రజాశక్తి-పంగులూరు

రోడ్డు మార్జన్‌లో టీ తాగుతున్న వ్యక్తిని పాల ట్యాంకర్ ఢీకొనడంతో గాయాలైన ఘటన ఆదివారం జరగ్గా అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ వినోద్ బాబు అందించిన సమాచారం మేరకు.. దర్శి మండలం చలివేంద్రం గ్రామానికి చెందిన బాదం వెంకటేశ్వర రెడ్డి గుంటూరు నుంచి ఆదివారం స్వగ్రామం బయలుదేరాడు. పంగులూరు మండలం ట్రైనింగ్ వరం వద్దకు చేరుకున్న వెంకటేశ్వర రెడ్డి అద్దంకి వైపు వెళ్లే రహదారి అంచును నిలబడి టీ తాగుతున్నాడు. అదే సమయంలో అదే రహదారిలో వస్తున్న పాల ట్యాంకర్ వెంకటేశ్వర్ రెడ్డిని ఢీకొనడంతో కాలికి, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వెంకటేశ్వర్ రెడ్డిని చికిత్స నిమిత్తం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. వైద్యశాల నుంచి వచ్చిన నివేదిక మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగదు పురస్కారాలు అందజేస్తున్న నాయకులు

విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి - వేటపాలెం

పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అభినందించి నగదు పురస్కారాలు అందజేశారు. ఒరిస్సాకు చెందిన కొండపల్లి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఈ పురస్కారాలు అందజేశారు. జూనియర్ ఇంటర్‌లో 470/ 452 మార్క్యులస్త్ర సాధించిన వేటపాలెం మండల పరిధిలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ విద్యార్థి చింతం జగదీష్, 10వ తరగతిలో హైస్కూల్ విభాగంలో 600/578 మార్కులు సాధించిన బొడ్డు లక్ష్మీ తిరుపతమ్మ, జడ్‌పి హైస్కూల్లో చదివి 582 మార్కులు సాధించిన సత్రం నేహాను అభినందించి నగదు పురస్కారాలు, మెంమోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుర్మా రాహుల్జీ, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి యారాసు అరుణ్ బాబు, కోశాధికారి చింతా రాము, రాష్ట్ర మీడియా ప్రతినిధి చింతం కోటి వీరయ్య, కన్వీనర్ నాసిక భవాని వర శివాజీ, వైస్ ప్రెసిడెంట్ గుత్తి వర ప్రసాద్‌రావు, సెక్రటరీ జాగాబతుని పోతురాజు, జాయింట్ సెక్రటరీ పిచ్చుక భార్గవ రామ్, జాయింట్ సెక్రటరీ దోగుపర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ నాయకుల నిరసన

ప్రజాశక్తి-వేటపాలెం

గోప్యంగా ఉండాల్సిన ఉపాధ్యాయుల సేవా పుస్తకంలోని విషయాలు బయటకు రావడాన్ని నిరసిస్తూ ఎంఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ గోప్యంగా ఉండాల్సిన ఉపాధ్యాయుల సేవా పుస్తకంలోని విషయాలు ఎలా వెలుగు చూసాయని ప్రశ్నించారు. సంబంధిత ఎంఇఒపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఎస్ఆర్ కాపీలు బయటికి రావడం హేయమైన చర్య అని తెలిపారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పింజల శ్రీనివాసరావు వైకల్యంపై సిహెచ్.శ్రీనివాసరావు అనే ఉపాధ్యాయుడు ఈనెల 12న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ ఫిర్యాదులో ఎలాంటి వాస్తవాలు లేవని దుయ్యబట్టారు ఫిర్యాదుదారుడి ఎంఇఒ-1 సహకరించారని విమర్శలు గుప్పించారు.ఉపాధ్యాయుల సర్వే సర్వీస్ రిజిస్టర్లకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనలో ఎంఇఒ -1 జెవి. సబ్బయ్య వివరణ ఇస్తూ ఎస్ఆర్‌లోని ప్రతులు వెలుగు చూడటంపై ఎవరి ప్రమేయం ఉన్నదో శాఖ పరమైన విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు టి. వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీనివాసరావు, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షుడు బిక్షాల బాబు, జిల్లా కార్యదర్శి పి.సురేష్ బాబు, కుర్రా శ్రీను, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, సిద్ధం పాపారావు, సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరరావు, గౌరాభక్తుని సూరిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఆదర్శ కమ్యూనిస్టు సుబ్బారావు స్ఫూర్తితో...

ప్రజా సమస్యలపై పోరాటాలు

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి-కొల్లూరు

ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ సుబ్బారావు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ,ప్రజల పక్షాన కమ్యూనిస్టులుగా పోరాటాలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి తెలిపారు. మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో కామ్రేడ్ ధూళిపాళ్ల సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. ఎసిపిఎం మండల మండల కార్యదర్శి వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో రమాదేవి మాట్లాడుతూ పాలకులు చిత్తశుద్ధి, నీతి, నిజాయతీతో పనిచేసినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.కమ్యూనిస్టు పార్టీగా నిరంతరం పేద ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతోనే కషి చేస్తారని తెలిపారు. అలా చేసిన వారిలో కామ్రేడ్ సుబ్బారావు ఒకరని కొనియాడారు. దేశంలో మతోన్మాదం ఎక్కువైందని టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి బాధాకరమని తెలిపారు. మహ్మాతా గాంధీని చంపిన గాడ్సే బొమ్మను పార్లమెంట్లో పెట్టి పూజిస్తున్నారు. ఈ విధంగా ప్రజల మధ్య విభేదాలు సష్టించే విధంగా కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సైన్యాన్ని తగ్గించినట్లు తెలిపారు. దీంతో ఉన్న కొంది మంది సైన్యంపై అధిక భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి సైన్యాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఉగ్రవాదం నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టే చర్యలను నిలుపుదల చేయాలని కోరారు. మే2న అమరావతి రాజధాని పనులు పున ప్రారంభించడానికి రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కావాల్సిన పూర్తిగా నిధులు ఇచ్చే విధంగా ఉండాలన్నారు. తెనాలి ప్రజా వైద్య నిపుణులు డాక్టర్ భీమవరపు సాంబి రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య వైద్యం ప్రజలకు దూరమైందన్నారు. వియత్నం రాష్ట్రంలో ప్రజల సుఖశాంతులతో ఉంటున్నారన్నారు. తొలుత సుబ్బారావు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేమూరు మండల కార్యదర్శి బి.అగస్టీన్ , దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు ,సిపిఎం తెనాలి మండల కమిటీ సభ్యుడు శివసాబిరెడ్డి , మండల కమిటీ సభ్యులు బొనిగల సుబ్బారావు, టి సురేష్, పి నాగమల్లేశ్వరరావు, సిపిఎం గ్రామ కమిటీ సభ్యులు గొల్ల రాంబాబు, కనపర్తి నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సంపద తయారీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడి మండలం పూనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పిడిఒ కుమార స్వామి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డిపిఒ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు సలహాలుచేశారు. పంచాయతీ కార్యదర్శి అశోక్ కు వర్మీ కంపోస్టు తయారీపై సూచనలు చేశారు. నాడేప్ పిట్స్ నిర్మించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కష్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్,గ్రామ మాజీ సర్పంచి సాంబయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లూకయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కామ్రేడ్ లూకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి- చీరాల

ఉద్యమ రంగంలోనూ, ఉపాధ్యాయుడి సేవలు అందించి ఎందరో విద్యార్థు లను బావి భారత పౌరులుగా తీర్చి దిద్దిన యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు పి. లోకయ్య సేవలు మరువలేనివి అని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. హరీష్ పేటలో కామ్రేడ్ లూకయ్య మూడవ సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చీరాల మున్సిపల్ పరిధిలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయ వత్తిని కొన సాగిస్తూ మరోవైపు ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నేత లూకయ్య అని తెలిపారు. నేటితరం యువతకు గుర్రం జాషువా జీవిత చరిత్ర తెలియజేయాలనే సంకల్పంతో గుర్రం జాషువా సాహితీ సంస్థను ఏర్పాటు చేసి సాహితీ పుస్తకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి లూకయ్య తన గొప్పతనాన్ని చాటారన్నారు. లూక్య వద్ద విద్యాభ్యాసం నేర్చుకున్న ఎందరో విద్యార్థులు నేడు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. లూకయ్య అనేక రంగాలలో సేవలు అందిం చినట్లు తెలిపారు. గుర్రం జాషువా సాహితీ సంస్థ వ్యవ స్థాప కులుగా, జన విజ్ఞాన వేదిక పట్టణ ఉపాధ్యక్షుడిగా అనేక రంగాలలో సేవలందించారు అన్నారు. తొలుత లూయ్య చిత్ర పటానికి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో లూకయ్య సతీమణి కరుణ కుమారి, కుమారుడు శరత్ చంద్ర, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జడ వినయ్ కుమార్, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్. బాబూరావు, పి.కొండయ్య, వసంత రావు, ఎల్.జయరాజు, యుటిఎఫ్ నాయకులు జానీ బాషా, కుర్రా శ్రీను, పిచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని..

పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- చీరాల

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.వసంతరావు తెలిపారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్-స్వచ్ఛ్ ఆంధ్ర పేరుతో వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా దశాబ్దాల తరబడి శ్రమ దోపిడీ చేస్తున్నట్లు తెలిపారు.ఆకలితో బాధపడుతున్న కార్మికుల గురించి పట్టించుకోవడం లేదన్నారు ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 4 నెలల నుంచి 7 నెలల వరకూ కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. దీంతో కార్మికులకు పూట గూడ గడవడం కూడా కష్టంగా ఉందన్నారు. అనంతరం ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యంను కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, కూరపాటి పోతురాజు, వంశీ నాగమ్మ , సునీత , భాగ్యమ్మ, మేరీ, నవీన్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి - చీరాల

చీరాల పట్టణ ప్రజలకు తాగు నీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్లు లీకై తాగు నీరు కలుషితం అవుతోంది. ఈ విషయం గురించి 'మురుగు కాలువలో పగిలిన తాగు నీటి పైపులు' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రిలో శనివారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పగిలిన పైపులైన్లకు ఆదివారం నుంచి మరమ్మతులు పనులు ప్రారంభించారు. ఓ వైపు తాగునీరు మరోవైపు మురుగు కాలువలోని నీళ్ల అధికంగా ఉండ డంతో పరిస్థితి చెరువును తలపి ంచింది. పనులకు కొంతమేర ఆటంకం ఏర్పడింది. సోమవారం ఉదయం నుంచి మురుగు నీటిని ప్రొక్లెన్ సాయంతో బయటకు పంపారు. పగిలిన పైపులను మార్చి నూతన పైపులు ఏర్పాటు చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు పనితీరు పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన

పైపులైన్‌కు మర్మతులు చేయిస్తున్న అధికారులు

వైద్యాధికారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం..

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి
- వైద్యాధికారులతో మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు తమ ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యాధికారులు, కొండపి నియోజకవర్గ వైద్య అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐపీ విభాగంలో మేల్ వార్డు, ఫీ మేల్ వార్డు, స్టోర్ రూమ్ లకు సంబంధించి పలు మార్పులపై చర్చించారు. ఒంగోలు రిమ్స్ లో పెయింటింగ్ పనులపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ పేదల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసనాయక్, డాక్టర్ సూరిబాబు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



రవిని సత్కరిస్తున్న రాజీవ్

సమన్వయకర్త రవిని కలిసిన రాజీవ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన పాలడుగు రాజీవ్ సోమవారం నాడు ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కర్త చుండూరు రవిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి కేటాయించడానికి కషి చేసిన రవిబాబుకు రాజీవ్ కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కషి చేయాలని రాజీవ్‌కు సూచించారు. వైసిపి జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కొత్తపట్నం మండల అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌జెడి పద్మను కలసిన కాంట్రాక్ట్ జెఎసి నాయకులు

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్ విద్య జోన్-3 (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల) ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్‌జెడి) జగన్నాథం పద్మను కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆర్‌జెడి జగన్నాథం పద్మను కాంట్రాక్ట్ జెఎసి నాయకులు సోమవారం గుంటూరు కార్యాలయంలో కలిసి అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టనున్న రేషనలైజేషన్, బదిలీల నేపథ్యంలో కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సర్వీస్ డిస్టబ్ అయిన వెంటనే జాప్యం లేకుండా సర్దుబాటు చేయాలని వారు కోరారు. ఆగిపోయిన రెగ్యులరైజేషన్ పునరుద్ధరణ అంశం, ఇతరత్రా కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారంలో తమ పట్ల సానుభూతిని చూపాలని కోరారు. ఆర్‌జెడిని కలిసిన వారిలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేశ్, కో-చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, సైదులు, వీరయ్య ఉన్నారు.

జీవన ప్రమాణాలు పెంపొందేలా విజన్‌ప్లాన్

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నియోజకవర్గ స్థాయి పరిస్థితులు వనరులను పూర్తిగా అధ్యయనం చేసి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా విజన్ ప్లాన్‌ను రూపొందించడంలో ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం ఒంగోలు ఎన్‌జిఒ హోమ్‌లో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా నియోజక వర్గాల విజన్ డాక్యుమెంట్ రూపకల్పన, ముఖ్య నిర్దేశిత లక్ష్యాలపై ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు సంబంధించి ఏర్పాటుచేసిన వర్క్ షాప్‌లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్‌ను రూపొందించామన్నారు. ప్రస్తుతం నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేయటానికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు వర్క్‌షాప్‌ను నిర్వహించామన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పది సూత్రాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకొని అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వర్క్ షాప్‌లో ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలతో పాటు ప్రైమరీ, సెకండరీ, సర్వీస్ వివిధ సెక్టార్లపై అవగాహన కల్పిస్తామన్నారు. నియోజక వర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సజనాత్మకంగా ఆలోచించాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందేలా నియోజకవర్గ స్థాయి ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. వర్క్‌షాప్‌లో ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల సిపిఓలు డి.వెంకటేశ్వర్లు, రఘురామయ్య, ప్లానింగ్ డిపార్ట్మెంట్ సలహాదారు సీతాపతి, రెండు జిల్లాలకు చెందిన నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, సివిఎపి స్టాఫ్ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ తమీమ్‌అన్సారియా
- 'మీ కోసం'కు 268 వినతులు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్థసారథి, మాధురి, విజయజ్యోతితో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 268 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ గ్రంథాలయానికి వెళ్లాలి: డిఇఒ

తరగతులను ప్రారంభిస్తున్న డిఇఒ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి.. పుస్తక పఠనం, గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పప్పెట్ మేకింగ్, డ్యాన్స్‌ను విద్యార్థులు నేర్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్‌కుమార్ తెలిపారు. ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులను డిఇఒ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది సంపూర్ణమ్మ, సందీప్, పి.ఇమ్మానుయేలు, అనిల్‌బాబు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న చంటి కుటుంబసభ్యులు

షిఫ్ట్ ఆపరేటర్ కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

యర్రగొండపాలెం మండలం కొలుకుల పంచాయతీలో విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మతి చెందిన వెలవల చంటి కుటుంబానికి న్యాయం చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలు ప్రకాశం భవనం వద్ద కుటుంబ సభ్యులతో కలసి ఆయన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియాను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుజన్ మాదిగ మాట్లాడుతూ మానవతా దక్పథంతో చంటి కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌ని కోరారు. ఆయన భార్యకి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, ముగ్గురు చిన్న పిల్లలకు గురుకుల పాఠశాలలో ప్రభుత్వమే చదువు చెప్పించాలన్నారు. దీంతో పాటుగా నాలుగు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, పత్రా బంగారం, వంశీ, మంద ఆశీర్వాదం, మంద జాన్, సుధాకర్, వెలివేల చిన్నయ్య, గురవయ్య పాల్గొన్నారు.

మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలని, మరణించిన వారికి అంతిమయాత్ర వాహనం ఫ్రీజరీ బాక్సులు ఉచితంగా అందించాలని సంస్థ కన్వీనర్ మారెళ్ల సుబ్బారావు తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం సోమవారం ఒంగోలులోని సర్వజన ఆరామ క్షేత్రంలో ఒంగోలు శాఖ అధ్యక్షులు కె.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మానవత సంస్థ సభ్యత్వం చేర్పించాలని తెలిపారు నగర ప్రజలు ఫ్రీజరీ బాక్సులు ఉచితంగా కావలసినవారు 9441049575, 9440338266 నెంబర్లలో సంప్రదించాలని సంస్థ చైర్మన్ తమటం రామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి భోగిరెడ్డి, ఉపాధ్యక్షులు శరభలింగాచారి, కార్యదర్శి డి.చంద్రశేఖర్, కమిటీ సభ్యులు మంగళగిరి నరసింహారావుచౌదరి, తన్నీరు సురేష్ పాల్గొన్నారు.

బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి..

- ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే పోరాటం తప్పదు
- పొగాకు రైతుల సదస్సు డిమాండ్

సదస్సులో మాట్లాడుతున్న జయంతిబాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బర్లీ పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, 'పొగాకు ఉత్పత్తి దారుల సంఘం 'వంటి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలుచేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని 'పొగాకు రైతుల సదస్సు' డిమాండ్ చేసింది. సోమవారం సాయంత్రం స్థానిక ఎల్ బిజి భవన్ లో 'బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని' డిమాండ్ చేస్తూ పొగాకురైతుల సదస్సు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతి బాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, జయంతి బాబు మాట్లాడుతూ గత పాతిక, ముప్పై ఏళ్లుగా ఇంకొల్లు పర్చూరు ప్రాంతాలకు పరిమితమైన బర్లీ సాగు ఏటీసీ, జిపిఐ,మహాలక్ష్మి వంటి కంపెనీల ఏజెంట్ల ప్రోత్సాహంతో జిల్లావ్యాప్తంగా విస్తరంగా సాగు చేశారన్నారు. తీరా దిగుబడి వచ్చాక పొగాకు కొనుగోలు చేయకుండా ఆ కంపెనీలు ముఖం చాటేశాయని వారు విమర్శించారు. బోర్డు అధికారులు,జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు ఆఖరికి ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లినప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లున్నారు తప్ప పొగాకు రైతులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ నియంత్రణ లేని కారణంగా వ్యాపారులకు ఇష్టారాజ్యంగా మారిందని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన పేద, చిన్న, సన్నకారు రైతులకు ఆశలు కల్పించి సాగు చేయించిన కంపెనీలు ముఖం చాటేయడం దుర్మార్గమన్నారు. వచ్చేనెల 5వ తేదీ లోపు ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే రైతాంగం ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, కౌలు రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాలకోటయ్య, టి శ్రీకాంత్, మాట్లాడుతూ 'బర్లి పొగాకు' బోర్డు పరిధిలోకి తేవాలని, కంపెనీలచే కొనుగోలు చేయించడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని లేదా రూ 100 కోట్లు కేటాయించి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించాలని తీర్మానించారు. సదస్సులో రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, కౌలు రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు పి హనుమంతరావు, రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, పి సురేష్, పాలపర్తి యోనా, జి ప్రతాప్, అత్తంటి ఆదాము, పి లింగరావు, చుండూరు శ్రీధర్, కనపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

బీడు భూముల సర్వేకు ప్రత్యేక బృందాలు

తహశీల్దారు పార్వతి

ప్రజాశక్తి-వేటపాలెం

బీడు భూముల సర్వేకు విలేజ్ లెవెల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు పి. పార్వతి చెప్పారు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు అధ్యక్షతన అగ్రికల్చర్ హార్టికల్చర్ ఎన్ఆర్ఇజిఎస్ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా చీరాల ఉద్యాన శాఖ అధికారి అలేఖ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల ప్రకారం బీడు భూముల సర్వే చేసేందుకు విలేజ్ లెవెల్, మండల స్థాయి టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీడు, భూములు, సేద్య యోగ్యమైన సాగు చేయని (కల్టివబుల్ వేస్ట్) భూములను ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వే చేసి విలేజ్ లెవెల్ టీమ్స్ గా ఉన్నా విఏఎ, విహెచ్ఎ, విఆర్ఒల సహకారంతో జాబితాలు చేసి ఆ భూమిలో రైతులు ఉద్యాన పంటలు సాగు చేయడానికి, ఆ భూమిని సాగు విధానంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎపిఒ దాసు మాట్లాడుతూ హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద 25 రకాల పండ్ల మొక్కలు, మునగ, మల్లి గులాబీ మొక్కలను 100 సబ్సిడీపై ఉపాధి హామీ చట్టం ద్వారా ఇవ్వనున్నట్లు చెప్పారు. వేటపాలెం మండలానికి 40 ఎకరాలు టార్గెట్‌గా ఇచ్చినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎంపిడిఒ మాట్లాడుతూ బీచ్ ఎదురుగా ఉన్న స్థలంలో మొక్కలు నాటించాలన్నారు. కెనాల్ లైన్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కోసం ఐడెంటిపై చేసినట్లు తెలిపారు. తహశీల్దారు పార్వతి మాట్లాడుతూ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్స్ కి సహకారం అందించాలన్నారు. బీడు భూములు సర్వేలో వారికి కావాల్సిన సమాచారాని అందించాలని చెప్పారు. ఎఒ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ ఈనెల ఆఖరిలోపు గుర్తింపు పూర్తి చేసి టార్గెట్స్ రీచ్ కావాలన్నారు.అందు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు దాసరి శ్రీకాంత్, డ్రైనేజీ ఎఇ, ఇరిగేషన్ ఎఇ, విఎఎలు విహెచ్‌వెలు, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి బాపట్ల : జిల్లా నలుమూలల నుంచి వివిధ పనులపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు అందజేసేందుకు వచ్చిన ప్రజలకు యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేజండ్ల మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు మూడు నెలల పాటు ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణ రాజు, సభ్యులు తన్నీరు గోపి, బొగ్గవరపు శివ, పవన్, బండ్రెడ్డి అంకమ్మ రావు, భీమా కోటేశ్వరరావు, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి -పర్చూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు, సపోర్టు వారి ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సెంటర్‌లో నిర్వహిస్తున్న చలివేంద్రంలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు సోమవారం నుంచి మజ్జిగ పంపిణీని ప్రారంభించినట్లు క్లబ్ అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ తెలిపారు. దాతల సహకారంతో 50 రోజులపాటు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మజ్జిగ పంపిణీకి గడ్డిపాటి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు సహకరించినట్లు తెలిపారు. తొలి రోజున మజ్జిగ పంపిణీ తోటి పాటు పాయసం, ఓ పారిశుధ్య కార్మికుడికి చెప్పులు, చిరు వ్యాపారికి గొడుగు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సపోర్టు అధ్యక్ష, కార్యదర్శులు నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదా నందరెడ్డి, కోశాధికారి మున్నంగి వెంకటసుబ్బయ్య, సభ్యులు కోటా శ్రీనివాసరావు, కొల్లా నరేంద్ర కుమార్, పోలిశెట్టి చంద్రం, ఆకుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ప్రయోజనం

ప్రజాశక్తి- పంగులూరు : భూసార పరీక్షలు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రైతులు తప్పనిసరిగా తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని ఎఒ డి. సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం, కొండమూరు గ్రామాల్లో మట్టి నమూనాల సేకరణను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా భూమిలోని పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి- అద్దంకి : మండల పరిధిలోని ఐదు గ్రామపంచాయతీల్లో ఉపాధి పనులకు కూలీలు చాలా తక్కువగా హాజరవుతున్నారని, వారి సంఖ్యను పెంచాలని ఎంపిడిఒ బి. సింగయ్య తెలిపారు. ఒక్కొక్క పంచాయతీలో కనీసం 100 మందికి తగ్గకుండా పని కల్పించటం లక్ష్యంగా నిర్దేషించినట్లు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉపాధి పనులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు గ్రామాలలో ఇంకా ఎవరైనా పని కావాలనుకునే వారు ఉంటే వెంటనే ఎంపిడిఒను సంప్రదించాలన్నారు. ఈ పాటికే మండలంలోని వివిధ గ్రామాలలో 4,300 మంది కూలీలకు పనులు కల్పించినట్లు ఆయన తెలిపారు. ధర్మవరం పంచాయతీలో 320 మంది, శంఖవరప్పాడు 300 మంది పనులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

పైపులైన్ పనులను పరిశీలిస్తున్న సర్పంచి

నీటి పంపింగ్ పనులు పరిశీలన

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామంలో తహశీల్దారు కార్యాలయం ఎదురుగా ఆంజనేయస్వామి గుడి వెనుక మరియు పోలీస్ స్టేషన్ పక్కన డైరెక్ట్‌గా మంచినీటి సరఫరా చేసే పంపింగ్ బోర్లు ఫిల్టర్ పాయింట్స్‌లో భూగర్భ జలాలు తగ్గాయి. దీంతో నీరు అందకపోవడంతో ఆ ప్రాంతంలో మరో నూతన బోర్ పాయింట్లలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను గ్రామ సర్పంచి ధారా రవి కిరణ్మయి సోమవారం పరిశీలించారు. వేసవి దష్ట్యా ప్రజల మంచినీటి సమస్యలు తలెత్తకుండ కొత్తగా ఫిల్టర్ పాయింట్లు బోర్లు వేస్తున్నట్లు సర్పంచి తెలిపారు. పనులను త్వరితన పూర్తి చేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ వినతి పత్రం అందజేస్తున్న జైభీమ్‌రావ్ భారత్ పార్టీ నాయకులు

బుద్ధ జయంతిని అధికారికంగా నిర్వహించాలని

కలెక్టర్ వెంకట మురళికి వినతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు లోని బౌద్ధక్షేత్రం వద్ద మే 12న బుద్ధ జయంతి (బుద్ధ పూర్ణిమ) వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జై భీమ్‌రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుద్ధిష్ట దోవ రమేష్ రాంజీ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెంకట మురళికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రుత్వంతో కూడిన జీవన విధానం పంచశీలను ఆచరించడం ద్వారానే సాధ్యమని ప్రబోధించిన మహనీయుడు గౌతమ బుద్ధుడు అని తెలిపారు. స్పందించిన కలెక్టర్ వెంకట మురళి రేపల్లె ఆర్‌డిఒ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పర్యాటక శాఖ అధికారి, పంచాయతీరాజ్ అధికారులను ప్రత్యక్షంగా బౌద్ధ క్షేత్రాన్ని పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రే కోటయ్య, బాపట్ల, అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు కొచ్చర్ల వెనయ్ రాజు, పులిపాటి హేబేలు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎన్‌టిఆర్ నగర్ (జగన్ కాలనీలో) వేసవిలో తాగునీరు అందించాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావుకు ఎన్‌టిఆర్ నగర్ (జగనన్న కాలనీ)అభివద్ధి కమిటీ గ్రీవెన్స్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభివద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు,సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ కాలనీలో సుమారు 1100 మంది ఇళ్ళు నిర్మాణం పూర్తిచేసుకుని నివాసం ఉంటున్నారు. వీధిలైట్లు వెలగటం లేదని తెలిపారు. పాడైన వీధి లైట్లకు మరమ్మతులు చేయించాలన్నారు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి అయి ఇక్కడే ఉన్నట్లు వారికి డోర్ నెంబరు కేటాయించాలన్నారు. పన్నులు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివద్ధి కమిటీ కన్వీనర్ వి.ధనమ్మ, కో-కన్వీనర్ కె. రవికుమార్, సహాయకార్యదర్శి కె. నాంచారమ్మ, నాయకులు కె.అశ్వీరాదం, డి.ఆగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అవార్డులు

ప్రజాశక్తి - పంగులూరు

అవార్డులు అందదజేస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్

పంగులూరు మండలంలో గత ఆరు నెలల్లో వివిధ రంగాలలో సేవలందించిన పంచాయతీరాజ్ (గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది) ఉద్యోగులను అభినందిస్తూ మండల ప్రత్యేక అధికారి ఎం.అనంతరాజు సోమవారం ప్రత్యేక అవార్డులను అందజేశారు. పెన్షన్లు పంపిణీ, శానిటేషన్ నిర్వహణల, పంచాయతీ పన్నుల వసూలు, ప్రజలకు వివిధ రకాలు సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. ఈనెల 24న పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు అందజేయాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా చేసి ఇప్పుడు అందజేసినట్లు ఎంపిడిఒ స్వరూప రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సుమంత్, పంచాయతీరాజ్ ఎఇ హనుమంతరావు, ఆర్డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాస్, ఎఇ శివయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికా వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మాట్లాడుతున్న సిడిపిఒ విజయలక్ష్మి

కిషోర బాలికలకు వ్యక్తిగత పరి శుభ్రతపై అవగాహన కల్పిం చాలని సిడిపిఒ జి. విజయలక్ష్మి తెలిపారు. భట్టిప్రోలులోని భద్రకాళి నగర్‌లోని అంగన్‌డీ కేంద్రంలో కిషోర బాలిక వికాసంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఒ విజయ రాణి, సెక్టార్ సూపర్ వైజర్ సంపూర్ణ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

దళితులను బహిష్కరించిన

నిందితులపై చర్యలు తీసుకోవాలి

తహశీల్దారు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- చీరాల

విజయనగరం జిల్లా పోతురాజు పేటలో దళితులను గ్రామ బహిష్కరణ చేసిన నిందితులను శిక్షించాలని దళిత బహుజన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు స్థలం కబ్జాపై ప్రశ్నించిన దళితులను టార్గెట్ చేసి బహిష్కరించడం దుర్మార్గమన్నారు. దళితుల పట్ల దారుణంగా వ్యవహరించిన నింది తులను వెంటనే శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పున రావతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దారు గోపికష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలానీ అమీర్, అహ్మద్, బుడే, నవీన్, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ బాల్ క్యాంప్ ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు

సమ్మర్ ఫుట్ బాల్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి- చీరాల

పట్టణం లోని స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో సమ్మర్ ఫుట్ బాల్ క్యాంప్ సోమవారం ప్రారంభించారు. సీనియర్ ఫుట్ బాల్ ప్లేయర్ బొనిగల ప్రేమయ్య ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా క్రీడా కారులకు ఫుట్‌బాల్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకష్ణ, వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ చారుగుళ్ల హరి ప్రసాద్, టైక్వాండో కోచ్ సయ్యద్ సలావుద్దీన్, ఫుట్ బాల్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ఉగ్రదాడి అమానుష చర్య

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి- వేమూరు

కాశ్మీర్‌లో ట్యూరిస్టులపై ఉగ్రవాదుల దాడి అమానుష చర్య అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రం వేమూరులో ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన మృతులకు సోమవారం మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే2న రాష్ట్ర రాజధాని అమరావతిలో మోడీ పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

ప్రధాని సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- రేపల్లె

రాష్ట్ర రాజధాని అమరావతిలో మే 2న నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ సభను జయప్రదం ఆంధ్రప్రదేశ్ ఖాదీ,గ్రామీణ పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ కెకె. చౌదరి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె. చౌదరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అందుకోసం కూటమి నాయకులు ప్రజలు పెద్దఎత్తున తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, జివి.నాగేశ్వరరావు జి. శ్రీనివాసరావు, పంతాన్ని మురళీధర్ రావు, కె.వెంకటేశ్వరరావు తాత ఏడుకొండలు, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ, రవిశంకర్, మల్లాది రామకష్ణ, చింతల సుబ్బారావు, చంద్రబాబు పి.వెంకట్ యాదవ్, పట్టాభి రామారావు, రామాంజనేయులు, జనసేన పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు, మహేష్, బిజెపి రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాణిక్యాలరావు, పట్టణ అధ్యక్షుడు వాకా శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : రాష్ట్ర రాజధాని అమరావతిలో మే 2న నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ సమావేశం హాలులో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా తరలింపు ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు నాగబోతు సుజాత ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు కోటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్, తహశీల్దారు రవిబాబు, ఇఓపిఆర్‌డి శివరామ ప్రసాద్, ఎపిఎం హనుమంతరావు, చేవూరి వాసు రెడ్డి పాల్గొన్నారు.

పంగులూరు. : రాష్ట్ర రాజధాని అమరావతితో మే 2న నిర్వహిస్తున్న ప్రధాని మోడీ సభను జయప్రదం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం. అనంతరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మోడీ సభపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరాజు మాట్లాడుతూ మోడీ సభకు పంగులూరు మండలం నుంచి ఆరు బస్సులలో ప్రజలను తరలించనున్నట్లు తెలిపారు. అందుకోసం అధికారులు సమన్వంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ స్వరూప రాణి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాస్, ఇఓపిఆర్‌డి సుమంత్, పంచాయితీ రాజ్ ఎఇ గడ్డం హనుమంతరావు, పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివయ్య, ఎపిఎం జ్యోతి ప్రసాద్‌రావు, ఎంఇఓ జి. వీరాంజనేయులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలో సుమారు 1,000 కుటుంబాల మాదిగలు ఉన్నారని, వారికి శ్మశాన వాటిక లేక అనే ఇబ్బందులకు గురవుతున్నట్లు టిడిపి నాయకుడు పూనూరు నరేంద్ర తెలిపారు.శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో తహశీల్దారు శ్రీచరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ గతంలో మాదిగలు తమ సొంత నిధులతో స్థానిక నాగులుపాడు రోడ్డులో ఎకరా భూమి కొని సమాధుల తోటగా ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలమంతా సమాధులతో నిండిపోయినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే సమాధి చేసేందుకు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈవిషయం గురించి గతంలో అనేక సార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటి వరకూ సమస్య పరిష్కారం కాలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతానని తెలిపారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె .శివ చెన్నయ్య తెలిపారు. మండలంలోని అలవలపాడు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగాడాక్టర్ శివ చెన్నయ్య సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండ తగలకుండా బయటికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా గొడుగు తీసుకుని వెళ్లాలన్నారు. పొలం పనులకు వెళ్లే వాళ్ళు తలకు టవల్ చుట్టుకుని వెళ్లాలన్నారు. బయటికి వెళ్ళేటప్పుడు అందరూ వాటర్ బాటిల్స్ తప్పనిసరిగా తీసుకొని వెళ్లాలన్నారు. మంచినీళ్లు ఎక్కువగా తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ హరిబాబు, ఎఎన్ఎం రేణుక, సిహెచ్ఓ మార్తా, 104 సిబ్బంది ప్రతాప్, జాషువా, ఆశా కార్యకర్తలు విజయ, సువార్త ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి- చీరాల

విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడుతయాని ఎంఇఓ సుబ్రమణ్యేశ్వరరావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయం వృథా చేసుకోకుండదా గ్రంథాలయానికి వెళ్ళి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు చెస్, క్యారంబోర్డు, లూడో పోటీలు నిర్వహించారు. జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు డి.ధనమ్మ, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం

మాట్లాడుతున్న సబ్ ట్రెజరీ అధికారి మల్లికార్జున రావు

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె సబ్ ట్రెజరీ పరిధిలోని పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని స్థానిక సబ్ ట్రెజరీ అధికారి ఎ.మల్లికార్జున రావు తెలిపారు.పట్టణ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ లైఫ్ సర్టిఫికెట్లు, కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. అందుకు సంబంధించి ఏ సమస్యలు ఉన్న తన దష్టికి తీసుకుని వస్తే అప్పటికప్పుడు పరిష్కరించి పెన్షనర్లకు, సీనియర్ సిటిజన్లకు ట్రెజరీ సేవలు అందిస్తామని వివరించారు. పెన్షనర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు జె.సుబ్బారావు పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ట్రెజరీ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ట్రెజరీ అధికారి ఆ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు జె. సుబ్బారావు, కార్యదర్శి రాజారత్నం, కోశాధికారి నాగేశ్వరరావు, సభ్యులు సిహెచ్. నాగమల్లేశ్వరరావు, కాళిదాసు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి- సంతమాగులూరు

సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్‌ను స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలు, అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు నాగభోతు సుజాత, ఎపిఎం హనుమంతరావు, చింతా రామారావు, చేవూరు వాసు రెడ్డి, తమశీల్దారు రవిబాబు, డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మే 19న మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మహా కుంభాభిషేకానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మరియు వాల్ పోస్టర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి రవికుమార్ తన స్వగహంలో సోమవారం ఆవిష్కరించారు. కుంభాభిషేకానికి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు సహాయ కమిషనర్ మరియు నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు హరిశంకర అవధాని, ఆర్ఎస్ఎస్. చారి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి గొటిపాట్టి రవికుమార్

స్వామి వారికిఆహ్వాన పత్రిక అందజేస్తున్న సహాయ కమిషనర్ మరియు ఇఒ మదమంచి తిమ్మనాయుడు దంపతులు

ప్రథమ ఆహ్వాన పత్రిక అందజేత

శింగరకొండలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి మహా కుంభాభిషేకం మే 19న నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రథమ ఆహ్వాన పత్రిక క్షేత్రాధిపతి శ్రీ లక్ష్మీనరసింహస్వామికి, ద్వితీయ పత్రిక గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారికి, తతీయ ఆహ్వాన పత్రిక శ్రీ స్వామివారికి వేద స్వస్తి మంగళ వాయిద్య పురస్కారంగా ఆహ్వాన పత్రికలు కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మానాయుడు సోమవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు హరిశంకరావధాని, మదన్మోహన్, భక్తులు పాల్గొన్నారు.

చీరాల మున్సిపల్ చైర్మన్‌పై

అవిశ్వాస తీర్మానం వద్దు..

కలెక్టర్‌కు టిడిపి నేతల విన్నపం

కలెక్టర్‌కు విన్నవిస్తున్న గజవల్లి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వైసీపీకి చెందిన చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుపై టిడిపి మద్దతు కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం వ్యవహారం సోమవారం మరో మలుపు తిరిగింది. ఆయనపై అవిశ్వాస తీర్మానం వద్దంటూ టిడిపి చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీ నేతలు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళికి సోమవారం విజ్ఞాపన పత్రం అందజేశారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన కౌన్సిలర్లు చైర్మన్ జంజనంపై అవిశ్వాస తీర్మానం కోసం గత వారం జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ మేరకు ఈ అవిశ్వాసంపై ఓటింగ్ కోసం మే 14న ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో చీరాల పట్టణ టిడిపి అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కె సుబ్బలక్ష్మితో పాటు పలువురు పట్టణ వార్డుల అధ్యక్షులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తాము మొదటి నుంచి టిడిపిలో ఉండి చీరాల ఎమ్మెల్యేగా ఎం మాలకొండయ్యను గెలిపించుకున్నామని, ఎన్నికల తరువాత టిడిపిలో చేరిన పలువురు ఇతర పార్టీల నేతలు టిడిపిని, ఎమ్మెల్యే కొండయ్యను నష్టపరుస్తున్నారని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టిన వారిపై తమకు నమ్మకం లేదన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు వైసిపి వారి కోసం మనం పని చేయాల్సిన అవసరం లేదని చెప్పారని, అందువల్ల వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన వారి కోసం తాము పనిచేయాలని అనుకోవడం లేదని, అందువల్ల అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని కోరారు. దీంతో పట్టణ టిడిపి అధ్యక్షులు గజవల్లి స్థానిక ఎమ్మెల్యేపై తిరుగుబాటు జెండా ఎగరవేసినట్లు భావిస్తున్నారు.

గజవల్లి వైఖరికి టిడిపి ఖండన

పట్టణ టిడిపి అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు ఆయన బందం జిల్లా కలెక్టర్‌ని కలిసి.. ఇచ్చిన లేఖకు చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మాలకొండయ్యకు గానీ, ఇతర టిడిపి నాయకులకు గానీ ఎటువంటి సంబంధం లేదని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి సోమవారం ప్రకటన విడుదల చేశారు. సదరు లేక వారి వ్యక్తిగత అభిప్రాయం మీద ఇచ్చుకున్నదని, అనాలోచిత చర్య తప్పితే మరొకటి కాదని పేర్కొన్నారు. కాబట్టి ఈ దుందుడుకు ఆలోచనని పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు.

'సుభాషిణి' సేవలు ప్రశంసనీయం

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సుభాషిణి సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిణి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల ఉద్యోగ విరమణ సాధారణ విషయమని, అయినప్పటికీ ఉద్యోగ విరమణ చేయడం కొంత బాధగా ఉంటుందని అన్నారు. కొల్లూరు వరద సమయంలో మహిళా అధికారి అయినప్పటికీ సుభాషిణి కష్టపడి పనిచేశారన్నారు. ఆమె శేష జీవితం సంతోషంగా, ఆనందంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పర్యటనపై సోమవారం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని పర్యటన ను జయప్రదం చేసేందుకు చేపట్టాల్సిన చర్యల పై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు నియోజకవర్గం నుండి సుమారు 5 వేల మంది తగ్గకుండా వెళ్ళాలని దామచర్ల కోరారు. కార్యక్రమంలో పరిశీలకులు, విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పార్టీ సీనియర్ నాయకులు టివి శ్రీరామమూర్తి, తాతా ప్రసాద్, కె.కుసుమ కుమారి, వై.శశికాంత్ భూషణ్, శింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, కార్పొరేటర్స్ దాచర్ల వెంకట రమణయ్య, టి.రవితేజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌గా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గా పి శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ జె.వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

గత ప్రభుత్వంలాగా మాయమాటలు చెప్పం..

- మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..
- మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మత్స్యకారుల సంక్షేమానికి, వారి ప్రాంతాల సమగ్ర అభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సోమవారం మండలం పాకల పల్లెపాలెంలో నిర్వహించిన బ్యాంకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన సోమవారం రాత్రి ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల కుటుంబాల్లోని బాలికలు చదువుకోవడానికి శింగరాయకొండలో పాఠశాల నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ దిశగా ఇప్పటికే స్థలం కూడా కేటాయించామని తెలిపారు. పాకలకు రామతీర్థం మంచినీళ్లు తీసుకు రావడంపై దష్టి సారిస్తామన్నారు. కలెక్టర్ తమీమ్అన్సారియా మాట్లాడుతూ పాకలను పర్యాటకంగా అభివద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ముందుగా 30 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంటు రోడ్డులు, సైడు కాలువలను, రూ.15 లక్షలతో నిర్మించిన పల్లెపాలెం బీచ్ రోడ్డును వారు ప్రారంభించారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, శింగరాయకొండ ఎంపీడీవో జయమణి, తహశీల్దార్ రవి, టంగుటూరు తహశీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, షేక్ సంధానీబాషా, సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

పల్లెపాలెంలో సిమెంట్ రోడ్లు ప్రారంభం

గ్రామాలు అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ సచివాలయ వాలంటీర్ల వయవద్ధుల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం రాత్రి శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీలోని పల్లెపాలెంలో పల్లె పండుగ నిధులు ద్వారా ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్లను మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమిమ్ అన్సారియా ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ జెఇ జె.రవిబాబు, ఏఇ కోటశ్రీహరి, తహశీల్దార్ టి.రవి, ఎండిఓ డి.జయమణి, సర్పంచ్ సైకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎత్తిపోతల పథకం'పై

రైతుల ఆందోళనలను పరిశీలిస్తాం..

జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

మంత్రి రామానాయుడుతో మాట్లాడుతున్న రైతులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కొమ్మమూరు కాలువపై 58వ మైలురాయి పాంద్రపాడు వద్ద ప్రతిపాదిత ఎత్తిపోతల పథకం విషయమై రైతుల ఆందోళనలను పరిశీలిస్తామని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. ఉమ్మడి గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని కొమ్మమూరు కాలువ పై అప్పాపురం మెయిన్ ఛానల్ వద్ద ప్రతిపాదించిన ఎత్తిపోతల పథకంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బాపట్ల, పర్చూరు, సంతనూతలపాడు, చీరాల నియోజకవర్గాలకు చెందిన రైతులు సోమవారం విజయవాడలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుని కలిశారు.కొమ్మమూరు కాలువపై అప్పాపురం మెయిన్ ఛానల్ వద్ద ప్రతిపాదిత ఎత్తిపోతల పథకంను తక్షణమే రద్దు చేయాలని,స్థానిక రైతులతో చర్చలు జరిపి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.వ్యవసాయ భూములకు నీటి సరఫరా ఆటంకం లేకుండా చూడాలని కోరారు.రైతుల జీవనోపాధిని కాపాడే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు తమ వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను వివరిస్తూ ఈ పథకం వల్ల సుమారు లక్ష ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందక రైతాంగం తీవ్ర నష్టాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు తమ ఆవేదనను వివరిస్తూ తమ ప్రాంతం సుభిక్షంగా పంటలు పండించే ఫలవంతమైన వ్యవసాయ క్షేత్రంగా ఉందన్నారు. కానీ ఈ ప్రతిపాదిత ఎత్తిపోతల పథకం అమలైతే నీటి కొరత వల్ల రైతుల జీవనోపాధి ప్రమాదంలో పడటమే కాకుండా, స్థానిక ప్రజలు జీవనోపాధి కోసం వలసలకు వెళ్లే దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. "మా పొలాలు ఎడారులుగా మారకుండా, మా కుటుంబాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ స్కీమ్‌ను ఏకపక్షంగా అమలు చేయకుండా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి," అని రైతులు మంత్రి దష్టికి తీసుకెళ్లారు. రైతుల ఆందోళనలను శ్రద్ధగా విన్న మంత్రి రామానాయుడు ఖచ్చితంగా అర్జీలో పొందుపరచిన అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఏ రైతుకు నష్టం జరిగే పని ఈ ప్రభుత్వం చేయ్యదు. రైతుల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వారి జీవనోపాధిని కాపాడే దిశగా తగిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.ఈ మేరకు సదరు ఎత్తిపోతల పథక నిర్మాణం సాధ్యాసాధ్యాలపై ఇంజనీరింగ్ నిపుణులతో పరిశీలన చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఇచ్చిన హామీపై సానుకూల దక్పథాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నుండి తమ డిమాండ్లపై త్వరితగతిన స్పష్టమైన సమాధానం లభించాలని కోరారు. ప్రభుత్వం తమ హక్కులను కాపాడుతుందన్న నమ్మకాన్ని రైతులు వ్యక్తం చేశారు.

రాజకీయ లబ్ధి పొందేందుకు అసత్య ప్రచారాలు

- 'పహల్గాం'లో దాడిని స్వార్ధ రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నారు..
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

పహల్గాంలో జరిగిన దాడిని మతోన్మాద శక్తులు తమ స్వార్ధ రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నాయని, హిందూ-ముస్లిం ఐక్యతను దెబ్బ కొట్టి రాజకీయ లబ్ధి పొందాలని ముస్లిములపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. ఆదివారం రాత్రి బాపట్ల పట్టణం జమీందారు పేటలో ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'లౌకికతత్వం - సవాళ్లు' అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్టడీసర్కిల్ కమిటీ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు దాడులు చేసి 28 మంది టూరిస్టులను చంపడం దారుణమన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. ఇటువంటి సమయంలో కులమతాలకు అతీతంగా దేశమంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. మతుల కుటుంబాలకు ప్రతిఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి వంటి మతోన్మాద శక్తుల రాజకీయ కుతంత్రాలను తిప్పికొట్టాలన్నారు. నిఘా వర్గాలకు సమాచారం ఉన్నా కేంద్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఇలాంటి సంఘటన జరిగిందని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశానికి నష్టమేనన్నారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు బి.కొండయ్య, పార్టీ నాయకులు టి, కష్ణమోహన్, ఐద్వా జిల్లా నాయకురాలు సుభాషిణి, షేక్ సయిాద్ పీర్, కే. శరత్, బాపట్ల ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్ నాయకులు తిరుమలరెడ్డి, నూతలపాటి కోటేశ్వరరావు, కే. కోటేశ్వరరావు పాల్గొన్నారు.